# రోజూ తిరుమల ఆలయాన్ని తెరిచేది యాదవుడే: మాజీమంత్రి తలసాని

**విశ్వంభర, తెలంగాణ బ్యూరో:**
చిన్నారి మృతిపై సీఎం రేవంత్‌రెడ్డి వెంటనే స్పందించాలని మాజీమంత్రి, బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తలసాని శ్రీనివాస్‌యాదవ్ డిమాండ్ చేశారు. కుమ్మెర మల్లన్న జాతరలో రెండు నెలల చిన్నారి మృతికి కారణమైన వారిని శిక్షించాలని నాగర్‌కర్నూల్‌లో కొనసాగుతున్న దీక్షా శిబిరాన్ని గురువారం తలసాని సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అభంశుభం తెలియని చిన్నారి మృతికి కారకులపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 79 ఏండ్లు గడుస్తున్నా బడుగు బలహీన వర్గాల ప్రజలపై వివక్ష, దాడులు, దౌర్జన్యాలు కొనసాగుతూనే ఉన్నాయన్నారు. దేవుడిని దర్శించుకునే అర్హత బలహీన వర్గాలకు లేదా అని నిలదీశారు. దోషులను రక్షించేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. 15 రోజుల్లో వారిపై చర్యలు తీసుకోకుంటే హైదరాబాద్‌ను దిగ్బంధిస్తామని హెచ్చరించారు. అవసరమైతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామన్నారు. శ్రీ కృష్ణుడి వారసులుగా యాదవులకు గుర్తింపు ఉన్నదని.. నీతికి, నిజాయితీకి మారుపేరుగా యాదవులు నిలుస్తారని తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నా రు. గురువారం అచ్చంపేట నియోజకవర్గ పరిధి పదిర మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన రుక్మిణి సత్యభామ సమేత శ్రీ కృష్ణుడి ఆలయం ప్రారంభోత్సవం, విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమానికి తలసాని హాజరయ్యారు. హైదరాబాద్ నుండి భారీ వాహన శ్రేణితో బయలుదేరిన ఆయనకు మార్గమధ్యలో కడ్తాల్, కడ్తాల్ టోల్గేట్, డిండి, దేవరకొండ చౌరస్తా తదితర ప్రాంతాల్లో యాదవ సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై గజమాలతో సత్కరించారు. అనంతరం పదిర గ్రామానికి చేరుకోగా డప్పు చప్పుళ్ళు, బాణసంచా కాలుస్తూ భారీ ర్యాలీతో స్వాగతం పలికారు.



స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యాదవులకు ఎంతో గొప్ప చరిత్ర ఉన్నదన్నారు. తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని తెల్లవారుజామున 2.30 గంటలకు మొదటగా తెరిచేది యాదవుడే అని చెప్పారు. దేశంలో, రాష్ట్రంలో పెద్ద సంఖ్యలో జనాభా కలిగిన జాతి యాదవులని అన్నారు.

# జీడిమెట్లలోని ప్లాస్టిక్ గోదాములో భారీ అగ్ని ప్రమాదం



**విశ్వంభర,జీడిమెట్ల (హైదరాబాద్):** జీడిమెట్ల పారిశ్రామికవాడలోని ఓ ప్లాస్టిక్ గోదాములో గురువారం రాత్రి భారీ అగ్ని ప్రమాదం జరిగింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..ఇస్మాయిల్ కొన్నేళ్లుగా ప్లాస్టిక్ గోదాము నిర్వహిస్తున్నాడు. ఒక్కసారిగా మంటలు వ్యాపించి, దట్టమైన పొగ అలముకోవడంతో అందులో పనిచేస్తున్న కార్మికులు బయటకు పరుగులు తీశారు. సమాచారం తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలికి చేరుకుని రెండు ఫైరింజన్లతో మంటలు అదుపు చేశారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ప్రమాదం జరిగిందని ప్రాథమికంగా నిర్ధరించినట్టు జీడిమెట్ల ఇన్‌స్పెక్టర్ మల్లేశ్ తెలిపారు. గోదాం నిర్వాహకులు ఎలాంటి భద్రతా చర్యలు తీసుకోకపోవడం వల్లే ప్రమాదం జరిగిందని స్థానికులు చెబుతున్నారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# హయత్నగర్ టౌన్ ప్లానింగ్ లో అంతా గందరగోళం

**టౌన్ ప్లానింగ్ ఏసీపీ, టీపీయస్, డీసీ ల మధ్య సమన్వయ లోపం తో కదలని ఫైల్స్**
**ప్రభుత్వానికి లక్షలు కట్టిన. .అధికారులకు అడిగినంత ఇవ్వనిదే కదలని ఫైల్స్**
**డిప్యూటీ కమీషనర్ నిర్వహకం తో తలలు పట్టుకుంటున్న టౌన్ ప్లానింగ్ అధికారులు**

**విశ్వంభర, ఎల్బీనగర్:**
హయత్నగర్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ విభాగం లో అంతా గందరగోళం నెలకొంది. టౌన్ ప్లానింగ్ అధికారులకు డిప్యూటీ కమీషనర్ కి సంఖ్యత లేకపోవడం తో ప్రజలు తీవ్రంగా ఇబందులు ఎదురుకొంటున్నారు. బిల్డింగ్ పర్మిషన్స్ కోసం ప్రభుత్యానికి లక్షల రూపాయలు చెల్లెస్తున్న ప్రజలకు సత్వరమే ఫైల్స్ క్లియర్ చేసి నిర్మాణం అనుమతులు జారి చెయ్యాల్సిన అధికారులు వారి మధ్య సమన్వయ లోపం తో ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఆన్లైన్ లో పర్మిషన్ కోసం అప్లై చేసిన 15 రోజుల్లో నిర్మాణ అనుమతులు మంజూరు చెయ్యాల్సిన అధికారులు నెలల తరబడి ప్రజలను ఆఫీస్ ల చుట్టూ తిప్పించు కుంటున్నారు.టౌన్ ప్లానింగ్ విభాగం లో టిపియస్, ఏసీపీ లు టెక్నీకల్ గా వ్యవహారిస్తూ ఫైల్స్ పరిష్కారం చేయాల్సి ఉండగా వాళ్లు క్లియర్ చేసిన ఫైల్స్ పై డిప్యూటీ కమీషనర్ సిల్లీ కారణాలతో ఫైల్స్ ని రిటర్న్ చేస్తుండడంతో నెలల తరబడి ఫైళ్ళు పరిష్కరానికి నోచుకోవడం లేదు. సిల్లీ కారణాలతో ఫైల్స్ రిటర్న్ చేస్తుండడం తో టౌన్ ప్లానింగ్ అధికారులు ఏసీపీ, టీపీయిస్ తలలు పట్టుకుంటున్నారు. ఏదైనా డౌట్ ఉంటే ఏసీపీ ని పిలిచి మాట్లాడి ఫైల్స్ క్లియర్ చేయాల్సిన డిప్యూటీ కమీషనర్ కావాలని ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ,ఒక్కో ఫైల్స్ 5నుండి పది సార్లు పనిచేయ్యాలంటే టైం సరిపోవడం లేదని వాళ్లు తలలు పట్టుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు సమన్వయం పాటించి ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

**"ప్రజా పాలన" నినాదమేనా?**
ప్రజా పాలన అంటే పారదర్శకత, బాధ్యత, వేగం అనిసీఎం రేవంత్ రెడ్డి పదేపదే చెబుతున్నారు. అయితే కింది స్థాయిలో పరిస్థితి మాత్రం భిన్నంగా ఉండడంతో ప్రజల అవస్థలు వర్ణనాతీతం. ప్రభు




త్వం ఒకటి చెబితే, కొందరు అధికారులు వేరే విధంగా వ్యవహరిస్తే బాధ పడేది సాధారణ ప్రజలే. ప్రజల సమయం విలువైనది.వారిడబ్బు విలువైనది.వారి హక్కులు విలువైనవి.ఇప్పటికైనాజోనల్ కమిషనర్‌దృష్టిసారించి ప్రజాపాలన నినాదంగా మిగిలిపోకుండా చూడాలని ప్రజలు కోరుకుంటున్నారు.

**అవగాహన లేకపోవడమా? అలసత్వమా?**
రోజుల తరబడి ఫైల్స్ క్లియర్ కాకపోవడం తో పని పట్ల అవగాహన లేదని ప్రజలు అనుకుంటున్నారు. ప్రజల పనుల పట్ల అలసత్వం వహిస్తున్నారనే విమర్శలు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వానికి ప్రజలు పన్నుల రూపంలో లక్షల రూపాయలు చెల్లిస్తున్న ఎలాంటి బాధ్యత లేకుండా రోజుల తరబడి తిప్పుకోవడంతో ప్రజలు తీవ్ర అసహనానికి లోనవుతున్నారు. ఒక్కరోజులో అయిపోయే పనిని నెలలు నెలలు వేచి చూడాల్సిన పరిస్థితి.

# హెడ్ కానిస్టేబుల్స్ గా ఉద్యోగోన్నతి



**విశ్వంభర, సూర్యాపేట:** కోదాడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్స్ గా పని చేస్తున్న కె.విద్యాసాగర్ హెడ్ కానిస్టేబుల్స్ గా పదోన్నతి పొందారు. ఈమేరకు జిల్లా పోలీసు కార్యాలయం నందు జిల్లా ఎస్పి నరసింహ ప్రమోషన్ పొందిన హెడ్ కానిస్టేబుల్ ను ప్రమోషన్ ఉత్తర్వులు అందజేసి, మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలిపినారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఉద్యోగోన్నతి తో పాటుగా బాధ్యతలు పెరుగుతాయని బాధ్యతలు కు అనుగుణంగా విధుల నిర్వహణలో అప్రమత్తంగా ఉండి ప్రజలకు ఉత్తమ సేవలు అందించి ప్రజల మన్ననలు పొందాలని, పోలీస్ శాఖకు మంచి పేరు తేవాలని కోరినారు. క్రమశిక్షణతో మెలగాలని, తోటి సిబ్బందిని గౌరవించాలని సమన్వయంతో ముందుకెళ్లాలని కోరినారు. ఆరోగ్యం పట్ల, కుటుంబాల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. పోలీస్ సంఘం అధ్యక్షులు రామచందర్ గౌడ్ సిబ్బంది ఉన్నారు.

# మరణించిన పోలీసు కుటుంబాలకు ఆర్థిక భరోసా..
## పోలీస్ ఆరోగ్య భద్రత ఇన్సూరెన్స్ చెక్కు అందజేసిన జిల్లా ఎస్పీ



విశ్వంభర, సూర్యాపేట:జిల్లా పోలీస్ నందు కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తూ అనారోగ్యంతో మరణించిన కృష్ణయ్య కుటుంబానికి జిల్లా పోలీస్ కార్యాలయం లో ఎస్పీ నరసింహ ఐపిఎస్ ఆరోగ్య భద్రత ఇన్సూరెన్స్ నగదు చెక్కును అందజేశారు. పోలీసు సిబ్బంది సంక్షేమం కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తామని ఎస్పీ తెలిపారు. సిబ్బంది ఆరోగ్యం పై దృష్టి సారించాలి వ్యాయామం చేయాలి, మంచి ఆహారపు అలవాట్లు కలిగి ఉండాలి అని కోరారు. సిబ్బంది కుటుంబాలకు ఆరోగ్య భద్రత పథకం బాసట గా నిలుస్తుంది అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు రవీందర్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, పోలీసు సంఘం అధ్యక్షులు ఎస్ ఐ రామచందర్, సంక్షేమ ఆర్ఎస్ఐ సాయిరాం, సిబ్బంది ఉన్నారు.

# సాయిబాబా ఆలయంలో శ్రీ సాయి నామ శతకోటి జప మహా యజ్ఞం

**విశ్వంభర, ఎల్బీనగర్:**



దిల్ సుఖ్ నగర్ సాయి బాబా దేవాలయంలో నిర్వ హించిన శ్రీ సాయి నామ శతకోటి జప మహా య జ్ఞం ముగింపు కార్యక్రమం లో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పాల్గొన్నా రు. ఆలయ కమిటీ సభ్య లువేద పండితులతో కలిసి స్పీకర్‌కు ఘన స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వేదమంత్రాలతో ఆశీర్వాదం అందజేసి సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ ఎంతో ప్రఖ్యాతి గాంచిన సాయిబాబా మందిరానికి వచ్చి మహా యజ్ఞం లో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. తెలంగాణ ప్రజలు సుభిక్షంగా, సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. 100 కోట్ల నామాలు రాసిన భక్తులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేశారు. కార్యక్రమానికి ఆహ్వానించిన ఆలయ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.ఆలయ మాజీ అధ్యక్షుడు గుండా మల్లయ్య మాట్లాడుతూ 1984 నుంచి దాతల సహకారంతో ఆలయాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. పేద ప్రజలకు ప్రతిరోజూ మధ్యాహ్న భోజనం అందిస్తున్నామని, అనేక మందికి ఉచిత వైద్య సేవలు కూడా అందిస్తున్నామని పేర్కొన్నారు.కార్యక్రమంలో ఆలయ ట్రస్టు సభ్యులు, భక్తులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రంగనాయక స్వామి దేవాలయ నూతన పాలక మండలి ప్రమాణ స్వీకారం
## ముఖ్య అతిథి హాజరైన దేప భాస్కర్ రెడ్డి



**విశ్వంభర, మీర్ పెట్:** మహేశ్వరం నియోజకవర్గం జలపల్లి 65 డివిజన్ పరిధిలోని మామిడిపల్లి గ్రామంలో శ్రీ రంగనాయక స్వామి దేవాలయ నూతన పాలక మండలి ప్రమాణస్వీకారోత్సవంలో మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు , టీపీసీసీ సభ్యులు దేప భాస్కర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు. ఆయన మాట్లాడుతూఆధ్యాత్మిక కేంద్రాల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలిపారు.నూతన పాలక మండలి సభ్యులు స్వామివారి సేవలో తరిస్తూ, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా దేవాలయ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు .గ్రామంలోని పురాతన ఆలయాలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఆయన పేర్కొన్నారు. పాలక మండలి సభ్యులు.ఆదిల్ల సుజాత జంగయ్య (ఛైర్మన్), ఆదిల్ల నరేందర్, పాలపు రాములు, వరికుప్పల శివకృష్ణ,పాత్లావత్ శాంతి లింబియా.ఈ కార్యక్రమంలో అధికారులు ఈఓ - ఎండోమెంట్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి, ఇన్స్పెక్టర్ ప్రణీత్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ శ్రీశైలం గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు జహంగీర్, నవీన్ గౌడ్, నందీ ఈశ్వర్,లక్ష్మీనారాయణ,రవి నాయక్ ప్రసాద్ నాయక్, సోమిని ,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 28న సత్యం టెక్నో స్కూల్ క్రిస్టల్ జూబ్లీ వేడుకలు
## అతిథిగా రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య

**విశ్వంభర, హయత్ నగర్**



పెద్ద అంబర్‌పేట్‌లోని సత్యం టెక్నో స్కూల్ తన విద్యా ప్రస్థానంలో 15 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా "క్రిస్టల్ జూబ్లీ సెలబ్రేషన్స్ -- 2026" కార్యక్రమాన్ని ఈ నెల 28వ తేదీ సాయంత్రం 6 గంటలకు స్కూల్ క్యాంపస్ గ్రౌండ్స్‌లో ఘనంగా నిర్వహించనుంది.విద్యా రంగంలో నాణ్యత, క్రమశిక్షణ, సాంకేతిక అభివృద్ధి కలగలిపిన బోధనతో విశిష్ట గుర్తింపు పొందిన సత్యం టెక్నో స్కూల్ 15 ఏళ్ల విజయవంతమైన ప్రయాణాన్ని ఈ వేడుకల ద్వారా జరుపుకోనుంది.ఈ కార్యక్రమానికి రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య , మాజీ బీసీ కమిషన్ చైర్మన్ వకులాభరణం కృష్ణమోహన్ రావు, తెలంగాణ పాఠశాల విద్య అదనపు డైరెక్టర్ శ్రీ సి.హెచ్. రమణ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరవుతున్నట్లు తెలి పారు. .ప్రత్యేక ఆహ్వానితులుగా ఆర్‌జేడీ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ తెలంగాణ ఎం. సోమి రెడ్డి, ఆర్‌ఆర్ జిల్లా డీఈఓ పి. సుశీంద్ర రావు, బి-స్మాట్ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్. శేఖర్ రెడ్డి, జాతీయ బీసీ సంక్షేమ సంఘం నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ డా. ఆర్. అరుణ్ కుమార్ హాజరుకానున్నారు. స్కూల్ ఛైర్మన్, కరస్పాండెంట్ గుజ్జ సత్యం మాట్లాడుతూ, "15 సంవత్సరాలుగా తల్లిదండ్రులు, విద్యార్థుల విశ్వాసంతో మా విద్యా సంస్థ ఎదుగుతూ వస్తోంది. ఈ క్రిస్టల్ జూబ్లీ వేడుకలు మా ప్రయాణంలో ఒక మైలురాయి" అని తెలిపారు.

# తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ కమిటీ కీలక నిర్ణయాలు
## వైద్య రంగాభివృద్ధికి దిశానిర్దేశం

విశ్వంభర, హైదరాబాద్:




హైదరాబాద్ నగరంలో గ్రేటర్ హైదరాబాద్ అసోసియేషన్ సహకారంతో నిర్వహించిన ఐ ఐ హెచ్ పి తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ కమిటీ సమావేశం నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా హోమియోపతి వైద్య రంగ అభివృద్ధి కోసం చేపట్టాల్సిన చర్యలపై ఈ సమావేశం లో విస్తృతంగా చర్చించి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సమావేశంలో ముఖ్యంగా క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ అమలు విధానం, హైదరాబాదులో జాతీయ స్థాయి (నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోమియోపతి) అవసరం, ప్రతి జిల్లాలో ప్రభుత్వ హోమియో డిస్పెన్సరీలను పెంపు చేయడం, గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలను బలోపేతం చేయడం వంటి అంశాలపై సమగ్ర చర్చ జరిగింది.అదేవిధంగా, నూతనంగా ప్రాక్టీస్ ప్రారంభించే హోమియో వైద్యులకు శిక్షణ, మార్గదర్శకత్వం, ఆర్థిక ప్రోత్సాహకాలు అందించాల్సిన అవసరాన్ని నాయకులు ప్రస్తావించారు. రాష్ట్రంలో ఐ ఐ హెచ్ పి విస్తరణ కోసం సభ్యత్వ నమోదు కార్యక్రమాలు చేపట్టాలని, ల్లా స్థాయి సమావేశాలను నిరంతరం నిర్వహించాలని నిర్ణ యించారు. అవసరమైన సందర్భాల్లో ప్రభుత్వాన్ని సంప్రదించి హోమియో వైద్యుల హక్కులను పరిరక్షించేందుకు సంఘటితంగా ముందుకు సాగాలని తీర్మానించారు.ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులుడాక్టర్ గోరంట్ల చంద్రశేఖరరావు నాయకత్వం వహించగా, ప్రధాన కార్యదర్శి డాక్టర్ హరికృష్ణ , కోశాధికారి డాక్టర్ ఎన్. రాంబాబు సమన్వయం చేశారు. వారి సమగ్ర ప్రణాళిక, సమయపాలన, కృషి వల్లే సమావేశం విజయవంతమైందని సభ్యులు అభిప్రాయపడ్డారు.రాష్ట్ర జా యింట్ సెక్రటరీగా వ్యవహరిస్తున్న డాక్టర్ పల్స హరీష్ గౌడ్‌సమావేశంలో చురుకైన పాత్ర పోషించారు.

# మంత్రి పొన్నం ప్రభాకర్‌తో బీసీ కమిషన్ భేటీ


విశ్వంభర, తెలంగాణ బ్యూరో:



మంత్రి పొన్నం ప్రభాకర్ తో తెలంగాణ బీసీ కమిషన్ భేటీ అయింది. గురువారం తెలంగాణ సెక్రటేరియట్ లో కమిషన్ చైర్మన్ నిరంజన్, కమిటీ సభ్యులు తిరుమలగిరి సురేందర్, జయప్రకాష్, బాలలక్ష్మీలు మంత్రితో సమావేశమయ్యారు. ఇటీవల నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర మల్లన్న జాతరలో రజక కుటుంబంపై జరిగిన దాడి ఘటనపై క్షేత్ర స్థాయిలో పరిశీలించిన అంశాలు, అనంతరం జరిగిన పరిణామాలను పొన్నం ప్రభాకర్ కు బీసీ కమిషన్ చైర్మన్, సభ్యులు వివరించారు. దాడి ఘటనపై కమిషన్ రూపొందించిన నివేదికను ప్రజలు ప్రతిపక్షాలు లేవనెత్తిన అంశాలను సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. జరిగిన ఘటనపైన మంత్రి, బీసీ కమిషన్ తమ విచారాన్ని వ్యక్తం చేశారు.

# ఇంటర్ రెండో రోజు పరీక్షల్లో 4 మాల్ ప్రాక్టిస్ కేసులు నమోదు

**విశ్వంభర, తెలంగాణ బ్యూరో:** రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభమైన ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల్లో భాగంగా గురువారం జరిగిన ఇంటర్ సెకండియర్ సెకండ్ లాంగ్వేజ్ (పేపర్-××) పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. ఈ పరీక్షకు మొత్తంగా 97.76 శాతం విద్యార్థులు హాజరయ్యారు. ఈ పరీక్షకు మొత్తం 463354 విద్యార్థులు రిజిస్టర్ చేసుకోగా, 452980 మంది హాజరయ్యారు. 10,374 మంది గైర్హాజరయ్యారు. పరీక్షల నిర్వహణలో నిబంధనలు ఉల్లంఘించినందుకు గాను మొత్తం 4 మాల్-ప్రాక్టిస్ కేసులు నమోదయ్యాయి. ఇందులో వరంగల్ జిల్లాలో 3 కేసులు, రంగారెడ్డి జిల్లాలో ఒక కేసు నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. పరీక్షలు పారదర్శకంగా నిర్వహించేందుకు బోర్డు ప్రత్యేక పరిశీలకులను నియమించింది. వనపర్తి, వికారాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, ఆదిలాబాద్, మంచిర్యాల, వరంగల్, సిద్ధిపేట, మెదక్, కరీంనగర్, ములుగు, పెద్దపల్లి జిల్లాల్లోని పరీక్షా కేంద్రాలను వీరు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు.



మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ లోని వైబిఆర్ గార్డెన్స్ లో జరిగిన వెంకటాపూర్ మాజీ సర్పంచ్, గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బొర్రా జగన్ రెడ్డి తండ్రి బొర్రా రామ్ రెడ్డి దశదినకర్మ కు హాజరై చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన మహేశ్వరం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు తీగల కృష్ణారెడ్డి , పలువురు నియోజకవర్గ నాయకులు. **( విశ్వంభర, మీర్ పెట్)**